# 2

# బుడ్డిలో కన్నీళ్ళు

## (మత్తయి 5:4)

మత్తయి 5వ అధ్యాయంలోని ప్రతి ధన్యత "ధన్యతలు" అనే మాటతో అంతమవుతుంది. దీనినే "సంతోషం" అని కూడ అనువదించవచ్చు. ఈ "సంతోషం" లోకపు సంతోషముతో పోలిక లేకుండా యుండేంతవరకు పర్వాలేదు. ఈ లోకపు శ్రమలు ఎన్ని ఉన్నాగాని, నిజమైన సంతోషం మనలో ఉండాలంటే మత్తయి 5:3-12లో, దేవుడు మనకు వ్రాసి యిచ్చిన ఎనిమిది వాక్యాల మందుల చీటిని చూడండి, నేను దీనిని "అత్యధిక ఆనందం" అని పిలుస్తున్నాను.

ప్రతి ధన్యత కూడా ఈ లోకపు విధానానికి వ్యతిరేకంగా ఉంటుందని ఇదివరకే నేర్చుకున్నాం. "దేవుని వెఱ్ఱితనము మనుష్యజ్ఞానముకంటే జ్ఞానము గలది" (1 కొరింథీయులకు 1:25) అని పౌలు వ్రాస్తున్నాడు. దేవుని జ్ఞానమైన ధన్యతలు ఈ లోకమునకు వెఱ్ఱితనమగా ఉంటాయి. అయితే ధన్యతలను గ్రహించి వాటి సందేశానుసారం నడుచుకొనువారికి అత్యధిక ఆనందం కలుగుతుందని వారు చెప్పగలరు.

ఈ పాఠములో మనం రెండవ ధన్యతను చూస్తాము: "దుఃఖపడువారు ధన్యులు, వారు ఓదార్చబడుదురు" (మత్తయి 5:4). ఈ ధన్యత ఖచ్చితంగా మానవ జ్ఞానమునకు విరుద్ధమైనది. "ధన్యతలు" అన్న మాటకు బదులు "సంతోషం" అన్న పదాన్ని వాడితే ఇది అసలు వాక్య అర్థమునకే విరుద్ధముగా ఉంటుంది. "*దుఃఖపడువారు సంతోషంగా* ఉంటారు." దుఃఖము, విచారమునకు మానవ జ్ఞానం తగు మాత్రములోనే విలువను ఇస్తుంది. కొంతమందే దుఃఖపడడానికి ఇష్టపడతారు. మనం హాస్యగాళ్ళకి డబ్బులిచ్చి మరీ నవ్వు తెప్పించుకుంటాము. ఎల్లా వీలర్ విలౌకాక్స్ చెప్పిన ఈ మాటలతో అందరూ ఏకీభవిస్తారు:

> నవ్వు, లోకమంతా నీతో కలిసి నవ్వుతుంది;
> ఏడ్వు, నీవు ఒక్కడివే ఏడుస్తావు,
> విచారకర ఈ లోకం తన సంతోషాన్ని అప్పు తెచ్చుకోవాలి,
> ఎందుకంటే తనలోనే ఎన్నో సమస్యలున్నాయి.[1]

దీనికి భిన్నంగా "దుఃఖపడువారు ధన్యులు" అని ప్రభువు చెప్తున్నారు. "దుఃఖపడువారు"[2] అనే మాట (*pentheo*) నుండి వచ్చింది. దీనికి "దుఃఖించుట, విలపించుట"[3] అని అర్థం. "ప్రాచీన గ్రీకు భాషలో వేదనా పూరిత దుఃఖమును తెలియజేయుటకు ఉపయోగించే పదం ఇది. వివిదరకమైన దుఃఖమును తెలియజేస్తుంది ఇది."[4] ఇది "చనిపోయిన వారి నిమిత్తం విలపించుటకు వాడే పదం."[5] పాత నిబంధన గ్రీకు తర్జుమాలో (the LXX) ఈ పదం, యోసేపు చనిపోయాడనుకొని యాకోబు విలపించిన సందర్భంలో వాడబడింది (ఆదికాండము 37:34 చూడు). తన కుమారుడైన అబ్షాలోము చనిపోయినప్పుడు దావీదు విలపించిన సందర్భంలోనూ ఈ పదం వాడబడింది (2 సమూయేలు 19:2ను చూడు).[6]

ఇంతటి తీవ్రమైన దుఃఖం నిజమైన సంతోషమునకు ఏ విధంగా సంబంధించియుంటుంది?

ఈ పాఠము ముగిసేలోపు ప్రభుని వాక్యంలోని పరలోకపు జ్ఞానాన్ని మీరు అర్థం చేసికొనగలరు. అలాగే ఇందులోని సూత్రములు మీకు ఏవిధంగా సంతోషాన్ని ఇవ్వగలవు అన్న విషయాన్ని అర్థం చేసికొనగలరు.

## "దుఃఖపడువారు ధన్యులు ..."

**ఆదరించబడని దుఃఖితులు**

మునుపటి పాఠమువలెనే, దీనిని కూడ నకరాత్మక ధోరణిలోనే ఆరంభించుదాము. ప్రభువు ఏమని చెప్పలేదు? మొదటిగా, ప్రజలు ఏడుస్తున్నారు కాబట్టి వారిమీద ఆశీర్వాదం ఉంటుందని ఆయన చెప్పలేదు. ఏడ్వడంలో ప్రత్యేక గుణమంటూ ఏదీలేదు. తన ప్రజలు సుఖముగా సంతోషముగా ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడని వాక్యం అనేకమార్లు తెలియజేస్తుంది "సంతోషము గల మనము ఆరోగ్య కారణము" అని సామెతలు 17:22లో వ్రాయబడింది. "ప్రభువునందు ఆనందించుడి, మరలా చెప్పుదును ఆనందించుడి" (ఫిలిప్పీయులకు 4:4) అని పౌలు వ్రాస్తున్నాడు.

అంతేగాక కొంతమంది దుఃఖితులు ఆదరించ*బడరని* వాక్యం బోధిస్తుంది.[7] "లోక సంబంధమైన దుఃఖము మరణమును కలుగజేయును" (2 కొరింథీయులకు 7:10బి) అని పౌలు తెలియజేస్తున్నాడు. ఒక వ్యక్తి తను చేసిన క్రియలకు *ఫలితముగా* ఈ దుఃఖము అతనికి కలుగుతుంది. దీనిక ఉదాహరణగా ఒక విద్యార్థిని తీసుకోవచ్చు. అతడు పరీక్షలకు సరిగా చదువనందున అతడు మంచి మార్కులు పొందక దుఃఖితుడయ్యాడు. ఇటువంటి సోమరి విద్యార్థులు పరీక్షలు తప్పి ఏడుస్తుండగా అట్టివారు ఓదార్చబడుదురు, ఆదరించబడుదురు అని ప్రభువు చెప్పలేదు.

పాప సంబంధిత లోకానుసార దుఃఖమును గురించిన ఉదాహరణలను చూద్దాము. ఒక వ్యక్తి తలనొప్పితో బాధపడుతూ, ఉద్యోగం కోల్పోయి కుటంబ బాధలను బట్టి ఏడుస్తున్నాగాని అతడు దానినిబట్టి మద్యానిక బానిసయ్యాడు. తన జీవన విధానాన్ని మాత్రం అతడు మార్చుకొనలేదు. యూదా ప్రభువుని అప్పగించిన తరవాత "పశ్చాత్తాపపడి" (మత్తయి 27:3) నట్లుగా మనం చూస్తాము; అతడు తన తప్పును ఒప్పుకుని ప్రభువు వైపు తిరగలేదు. "ఆ మనుష్యుడు పుట్టియుండని యెడల అతడికి మేలని" ప్రభువు చెప్పారు (మత్తయి 26:24). రెండవ రాకడ దినమున ఘనులైన వారందరూ సింహాసనాసీనుడైన వాని యొక్కయు, గొఱ్ఱె పిల్ల యొక్కయు ఉగ్రతకు భయపడి మీరు మీ మీద పడి మమ్మును మరుగు చేయుడి అని పర్వతములతోను, బండలతోనూ చెప్తారు (ప్రకటన 6:16). ప్రభువు తిరిగి వచ్చు దినమున ఆయననుండి మనకు ఓదార్పు దొరకదు.

ఓదార్పునొందనొల్లని దుఃఖితులైన మరో గుంపు వారు మతపర దుఃఖితులు వారు క్రొత్త నిబంధనలోని దేవుని ప్రత్యక్షతను అంగీకరింపరు. ఇందుకు ఉదాహరణగా, యెరూషలేములో "దుఃఖిత గోడగా"[8] పిలువబడి పశ్చిమ గోడ దగ్గర చేరి ప్రార్థించే యౌవనులను చెప్పవచ్చు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో యిలా పాడుతారు:

> నాయకుడు: నిర్జనమైన మన భవంతి నిమిత్తం:
> ప్రజలు: మనం ఏకాంతముగా కూర్చుని దుఃఖిస్తాము.

నాయకుడు: నిర్మూలము చేయబడిన భవంతి నిమిత్తం:
ప్రజలు: మనం ఏకాంతముగా కూర్చుని దుఃఖిస్తాము.
నాయకుడు: పడద్రోయబడిన గోడల నిమిత్తం:
ప్రజలు: మనం ఏకాంతముగా కూర్చుని దుఃఖిస్తాము.
నాయకుడు: కోల్పోయిన మా మహిమ నిమిత్తం:
ప్రజలు: మనం ఏకాంతముగా కూర్చుని దుఃఖిస్తాము.
నాయకుడు: చనిపోయిన మన గొప్ప నాయకుల నిమిత్తం:
ప్రజలు: మనం ఏకాంతముగా కూర్చుని దుఃఖిస్తాము.
నాయకుడు: కాల్చివేయబడిన మన గొప్ప నాయకుల నిమిత్తం:
ప్రజలు: మనం ఏకాంతముగా కూర్చుని దుఃఖిస్తాము.[9]

యూదులు తాము కోల్పోయిన ఇశ్రాయేలు మహిమ నిమిత్తం, అలాగే మెస్సీయ్యా రాక నిమిత్తం మరియు ఆయన రాజ్యం నిమిత్తం ఆ గోడ దగ్గర చేరి విలపిస్తుంటారు. అంతేగాని వాగ్దానం చేయబడిన మెస్సీయ్యాగా వారు యేసు క్రీస్తుని అంగీకరించరు. వారి దుఃఖము ఎన్నటికీ ఓదార్చబడదు.

దేవుని విధానాన్ని అంగీకరించని దుఃఖితుల గురించి ఆలోచిస్తే, నా చిన్న తనంనాటి "విలాప వరుస"[10] గుర్తుకు వస్తుంది. ఇదే ఈనాడు "పాపుల ప్రార్థనగా" పిలువబడుతుంది. ఆ పాత కుర్చీల వరుసలో కూర్చున్నవారందరూ పెద్దపట్టున ఏడుస్తుండేవారు. కన్నీళ్ళు దారాపాతంగా కారుతుండేవి. కానీ దేవుడు మనలను ఈ విధంగా తన యొద్దకు రమ్మనుట లేదు. పౌలు తన పాపముల నిమిత్తం ఏడుస్తూ ప్రార్థిస్తుండగా, అననీయ అతనితో – "నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని" చెప్పారు (అపొస్తలుల కార్యములు 22:16).

ఆశీర్వదింపబడని దుఃఖితులను గురించిన మరో గుంపును చూద్దాము. ఇది వరకు చెప్పుకున్న గుంపువంటిదే. వీరు తమ పాపములను బట్టి దుఃఖిస్తారు గాని వాటి విషయంలో ఏమీ చేయరు.

> దక్షిణ సెయింట్ లూయిస్ ప్రాంతానికి చెందిన ఒక హైజాకర్ అనారోగ్యం పాలయ్యాడు. అప్పుడు తనలో ఆధ్యాత్మిక చింతన ప్రారంభమయ్యింది. అతడు ప్రార్థన చేసుకుని వాక్యం చదువుకుంటూ సువార్తికుని పిలువనంపించాడు. (ఒక సువార్తికుడు అతనితో యిలా చెప్పాడు – "నీవు దేవునితో సామాధాన పడాలంటే నీ దగ్గరున్న ఖరీదైన వజ్రాన్ని సంఘానికి ఇవ్వాలి." అతడిచ్చిన వజ్రాన్ని తీసుకుని సువార్తికుడు వెళ్ళిపోయాడు? మరలా అతడు బాగుపడిన తరువాత, తిరిగి తన నేర సామ్రాజ్యానికి వెళ్ళిపోయాడు.[11]

నిజాయితి లేని ఇటువంటి దుఃఖితులకు ఓదార్పు దొరకదు, "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని, పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 7:21) అని ప్రభువు చెప్తున్నారు. అలాగే, "కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచి యుండును" (యోహాను 3:36బి) అని ఆయన తెలియజేస్తున్నాడు.

**ఓదార్పునొందే దుఃఖితులు**

మనమిప్పుడు దీనిని నకారాత్మక ధోరణిలో చూద్దాము. ఓదార్పునొందే దుఃఖితులు

ఎవరు? దీని గురించి ఈ వచనం తెలియచేయుట్లేదు గాని దీని నేపథ్యాన్ని చూస్తే ప్రభువు మనసులో *ఆత్మీయ* దుఃఖము ఉందని స్పష్టమవుతుంది. మత్తయి 5:4 ప్రధానంగా 3వ వచనంలో చెప్పబడిన ఆత్మ విషయమైన దీనత్వమును గురించిన దుఃఖము గురించి మాట్లాడుతుంది,

> నాల్గవ శతాబ్దానికి చెందిన మత నాయకుడు జాన్ క్రిసోస్త ప్రభువు కొండమీద చెప్పిన ప్రసంగలోని ధన్యతల గురించి తన పత్రికలో యిలా వ్రాశారు – "అవి బంగారు గొలుసులోని కొక్కీల (లింకు) వంటివి." ఇవి ఒకదాని తరువాత ఒకటి ఒకదానికొకటి సంబంధించియుంటాయి. ప్రభువు తనకు తోచినట్లుగా ఈ ధన్యతలను కూర్చలేదు. ఆయన వాటిని దైవావేశముతో పొందికగా కూర్చారు. ఇవి ఒకదాని మీద ఒకటి నిర్మించబడి యున్నాయి.[12]

మత్తయి 5:4లో చెప్పబడిన దుఃఖమును "ఆత్మయందలి దీనత్వపు భావనను"[13] జేమ్స్ టోలో వర్ణిస్తున్నాడు. ఈ వ్యక్తీకరణ యొక్క ఉదాహరణను పౌలు రోమీయులకు 7లో ఇస్తున్నాడు. "అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను! ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును?" (24 వచనం). ఈ రకమైన దుఃఖమునకు అలాగే 2 కొరింథయులకు 7లోని "దైవిక దుఃఖమునకు" మధ్య సంబంధముంది. "దైవ చిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును" (10 వచనం). "దేవుని చిత్తమునకు అనుగుణమైన దుఃఖము విచారమైన దుఃఖము గాక పశ్చాత్తాపమునకు నడిపిస్తుంది. ఇది రక్షణను కలుగజేస్తుంది" అని NASB పేర్కొంటుంది.

మన పాపముల గురించి మనం దుఃఖించడం, పాపపంకితమైన ఈ లోకం గురించి,[14] అలాగే ఇతరులను నరకమునకు లాగివేసే యితరుల పాపమును గురించి కూడ మనం దుఃఖించేలా చేస్తుంది. "దుర్మార్గుల కామవికారయుక్తమైన నడవడిచేత బహు బాధపడిన నీతిమంతుడగు లోతును ఆయన తప్పించెను. ఆ నీతిమంతుడు వారి మధ్యను కాపురముండి, వారి అక్రమమైన క్రియల విషయములో దినదినము నీతిగల తన మస్సును నొప్పించుకొనుచు వచ్చెను" (2 పేతురు 2:7, 8), ప్రభువు యెరూషలేము పట్టనాన్ని చూసి "యెరూషలేమా, యెరూషలేమా, … కోడి తన పిల్లలను తన రెక్కల క్రింద ఏలాగు చేర్చుకొనునో అలాగే ఎన్నో మారులు నేను నీ పిల్లలను చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరొల్లకపోతిరి" (లూకా 13:34) అని అన్నారు. ఆయన ఆ పట్టణాన్ని చూసి, దాని విషయమై యేడ్చారు (19:41). నశించిపోతున్న తన తోటి యూద సోదరులను చూచినప్పుడు పౌలు "నాకు బహు దుఃఖమును, నా హృదయములో మానని వేదనయు కలవు. … పరిశుద్ధాత్మయందు నా మనస్సాక్షి నాతోకూడ సాక్ష్యమిచ్చుచున్నది. సాధ్యమైనయెడల, దేహ సంబంధులైన నా సోదరుల కొరకు నేను క్రీస్తునుండి వేరై శాపగ్రస్తుడనైయుండ గోరుదును" (రోమీయులకు 9:2, 3) అని చెప్తున్నాడు. నశిస్తున్న వారిపట్ల మనకు ఇటువంటి దుఃఖము కలిగినట్టయితే, మనం వారిని సువార్తతో చేరుకొగలం (రోమీయులకు 1:14, 16ను చూడు).

మైదానమందలి ప్రసంగంలో ప్రభువు మొదటిగా ఈ ధన్యతను నకారాత్మకంగా తెలియజేస్తున్నారు. "ఇప్పుడు ఏడ్చుచున్న మీరు ధన్యులు, మీరు నవ్వుదురు" (లూకా 6:21బి). తరువాత ఆయన ఇందులోని నకారాత్మక వివరణను ఇస్తున్నారు. "అయ్యో ఇప్పుడు నవ్వుచున్న వారలారా, మీరు దుఃఖించి యేడ్తురు" (6:25). 25వ వచనంలో సాధారణ

నవ్వు గురించి ప్రభువు చెప్పడం లేదు. ఈ నవ్వు మనకు ఆహ్లాదాన్ని ఇవ్వదు గాని, ఇది పాపయుక్తమైనది – పాపం విషయములో విచిత్రమేమీ లేదు!

## "... వారు ఓదార్చబడుదురు."

### స్పష్టమైన వ్యత్యాసం

ఓదార్పును గురించిన ధన్యతను చూసేముందు దీనిలో మనకు కనబడతున్న విరుద్ధ అర్థమును పరిశీలిద్దాం. "దుఃఖపడువారు *ధన్యులు (సంతోషిస్తారు)* వారు ఓదార్చబడుదురు." మొదటిసారి దీన్ని వినినప్పుడు ఇది ఆశ్చర్యం కలిగిస్తుంది. కానీ సంతోషం పొందడానికి అనుసరించే విధానములో ముందు ముందు దుఃఖభరిత రోజులు ఉంటాయని స్పష్టమవుతుంది. జీవితమంతా మనం కేవలం పచ్చిక మీదినే ప్రయాణం చేయము. మన పయనములో లోయలు, ఛాయలు ఉంటాయి. దీన్ని ప్రస్తావించకుండా సంతోషము గురించి ఏ చర్చ చేసినా అది నిష్ప్రయోజనకరమైనది.

ఆత్మీయ దుఃఖము మరియు సంతోషము మధ్య ఎటువంటి సంబంధం ఉంది? ఇక్కడ ఇవ్వబడిన విషయాలను గమనించండి. (1) *ఈ వైఖరే మనలను సంతోషమునకు నడిపిస్తుంది.* ధన్యతలలోని వరస క్రమమును గమనించండి. మన ఆత్మ యొక్క దీనత్వమును మనం గమనించినప్పుడు (మొదటి ధన్యత) సహజంగానే మనం మన ఆత్మీయ అవసరతల నిమిత్తం దుఃఖపడతాము (రెండవ ధన్యత). మనం మనమీద గాకుండా దేవుని మీదనే ఆధారపడాలన్న సత్యాన్ని మొదటి ధన్యత తెలియజేస్తుండగా, మనం దేవుని వైపు మొదటి అడుగు వేయడానికి రెండవ ధన్యత తోడ్పడుతుంది. మన పాపముల గురించి దుఃఖపడితే, అది మనలను విధేయులగుటకు, పాపక్షమాపణ పొందుటకు మన మనసును నడిపిస్తుంది. తద్వారా మనలో విధేయత, క్షమాపణ వంటి లక్షణాలు ఉంటాయి. 2 కొరింథీయులకు 7:10ను మరోసారి గమనించండి: "దైవ చిత్తానుసారమైన దుఃఖము *రక్షణార్థమైన మార్పును* కలుగజేయును" (10 వచనం; నొక్కి చెప్పింది నాది). మనం దేవునికి ఎంత దగ్గరైతే మనం అంత సంతోషంగా ఉంటాము.

(2) *ఆత్మీయ దుఃఖమునకు విలువల అవగాహన అవసరమని గుర్తుంచుకోండి.* ఒకవేళ మన ప్రాధాన్యతలు సరి అయినవే అయితే, అంత ప్రాముఖ్యం లేని విషయాల గురంచి మనం అంతగా విచారించము. (3) *ధన్యతలో చెప్పబడిన అంశం సత్యమైనది. శాశ్వతమైన ఆనందం ధన్యత వాగ్దానంలోనే ఉన్నదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోండి. మనం దుఃఖపడినప్పుడు నిజంగానే మనం సంతోషించగలము. ఎందుకంటే దేవుడు మనకు ఓదార్పును వాగ్దానం చేశాడు.*

మన దేవుడు ఆదరణనిచ్చు దేవుడని వాక్యం సెలవిస్తుంది, "*సమస్తమైన ఆదరణను* అనుగ్రహించు దేవుడు ... మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు" (2 కొరింథీయులకు 1:3, 4ఎ; నొక్కి చెప్పింది నాది).[15] మెస్సీయ్యా మనలను ఆదరించువాడని యెషయా గ్రంథములో చూస్తాము:

> ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది. దీనులకు సువర్తమానము ప్రకటించుటకును యెహోవా నన్ను అభిషేకించెను. నలిగిన హృదయము గలవారిని

ధృఢపరచుటకును చెరలోనున్నవారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును ... ;

"సీయోనులో దుఃఖించువారికి ఉల్లాస వస్త్రములు ధరింపజేయుటకును బూడిదెకు ప్రతిగా పూదండను దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమును ..." (యెషయా 61:1–3; లూకా 4:16–21).

కీర్తన 56:8లో మనకు ఒక ప్రోత్సాహకరమైన మాట కనబడుతుంది. ఇది మన పాఠము యొక్క శీర్షికకు మూలం, "నా సంచారములను నీవు లెక్కించియున్నావు. నా కన్నీళ్ళు నీ బుడ్డిలో నుంచబడియున్నవి" అని దావీదు దేవునితో అంటున్నాడు. సీసాలు, బుడ్డులు దావీదు కాలంలో అరుదగా ఉండేవి. అవి చాలా ఖరీదైనవి. కాబట్టి ఖరీదైనవి, అమూల్యమైన వాటిచే అందులో భద్రపరిచేవారు. ఖరీదైన అత్తరు, పాత వైన్, అరుదైన ఆయింట్‌మెంట్ వంటి వాటిని అందులో భద్రపరచేవారు. తన కన్నీళ్ళు కూడ అంత ప్రాముఖ్యంగా ఎంచబడాలని, అవి ఎన్నడూ మరువబడకుండా ఆయన బుడ్డిలో భద్రపరచబడాలని ఆయన కోరుకున్నాడు. కైసరు తన కన్నీళ్ళను బుడ్డిలో భద్రపరచియుంచేవాడని నేను విన్నాను. వీటిని ప్రదర్శన కోసం ఉంచేవారు. రోమా పౌరులను కదిలించివేసిన సంఘటనల్లో వారినుండి సానుభూతిని పొందడం కోసం కైసరు కన్నీళ్ళ బుడ్లను ఉంచేవారు.[16] ఈ రోజున నీ, నా కన్నీళ్ళు కూడా దేవునికి అమూల్యమైనవి. అవి బొట్టు బొట్టుగా చేర్చబడి దేవుని "బుడ్డిలో" భద్రపరచబడుతున్నాయి. ఆయన వాటిని ఎన్నడూ మర్చిపోడు. ఆయన మన గురించి శ్రద్ధ తీసుకుంటాడు. ఆయన మనలను ఓదార్చుతాడు.

**వాగ్దానం చేయబడిన ఆదరణ**

ఇది "వాగ్దానం చేయబడిన ఆదరణ ఏమిటి?" అన్న ప్రశ్న అడిగేలా చేస్తుంది. "ఓదార్చబడడం" అనే పదం *parakaleo* అన్న పదంనుండి వచ్చింది. ఇది "ఒకరి ప్రక్కనుండడమును" సూచిస్తుంది (*para* ["ప్రక్కన"] మరియు *kaleo* ["పిలువబడడం"]). దీనికి హితవు చెప్పుట, ప్రోత్సహించుట, బుద్ధిచెప్పుట అను అర్థాలున్నాయి (లూకా 3:18; 1 కొరింథీయులకు 1:10; హెబ్రీయులకు 10:25ను చూడు). మన వాక్య భాగంలో ఇది మనలను ఓదార్చడానికి దేవుడు మన ప్రక్కన నిలువబడడమన్న అర్థమును యిస్తుంది. ధన్యత ప్రారంభములోను, ప్రతి ధన్యత యొక్క పాక్షిక నెరవేర్పు ఈ భూమిమీద జరుగుతుందని, ఆ ధన్యత యొక్క సంపూర్ణ నెరవేర్పు పరలోకంలో ఉంటుందని చెప్పుకున్నాం. దుఃఖించేవారి విషయంలో వాగ్దానం చేయబడిన ఓదార్పు విషయంలోనూ ఇదే జరుగుతుంది.

(1) *ఈ జీవితంలోని ఆదరణ.* ఈ లోకంలో మన మూడవ ఆత్మీయ దుఃఖితుడయిన వ్యక్తికి రెండు రకాలుగా ఆదరణ దొరుకుతుంది. *మొదటిది, దేవుని వాక్యంలో చెప్పబడిన వాగ్దానాలు.* ఉదాహరణకు, ఒక వ్యక్తి తన ఆత్మీయ పరిస్థితిని బట్టి దుఃఖపడితే, అది పశ్చాత్తాపమునకు తద్వారా దేవునియందలి విధేయతకు దారితీస్తుంది. దాని ఫలితంగా పూర్వపు పాపముల క్షమించబడతాయి. "*మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము* ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొస్తలుల కార్యములు 2:38; నొక్కి చెప్పింది నాది) అని పేతురు అన్యులతో

చెప్తున్నాడు. పాపం చేసిన క్రైస్తవులను గురించి యోహాను ఈ విధంగా వ్రాస్తున్నాడు, "అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల మనము అన్యోన్య సహవాసముగలవారమైయుందుము. అప్పుడు *తన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును*" (1 యోహాను 1:7; నొక్కి చెప్పింది నాది). మన పాపములన్నియు క్షమించబడినవని ఎరుగుట ఎంతో ఆదరణ. ఐతియోపియ అధికారి బాప్తిస్మం పొందిన తరువాత (అపొస్తలుల కార్యములు 8:26-39), అతడు సంతోషముతో తిరిగి వెళ్ళాడు (39 వచనం).

మత్తయ 5:4లో చెప్పబడిన దుఃఖములో పాపము దాని ప్రభావమును గురించిన దుఃఖము కూడ ఉంటుందని ఇదివరకే చెప్పుకున్నాం. అలాంటప్పుడు దేవుని వాక్యంనుండి మరోసారి ఆదరణను గురించిన వాగ్దానం మనకు నిశ్చయం అవుతుంది. "కన్నీళ్లు విడుచుచు విత్తువారు సంతోష గానముతో పంట కోసెదరు. పిడికెడు విత్తనములు చేత పట్టుకొని యేడ్చుచు పోవు విత్తువాడు సంతోష గానము చేయుచు పనలు మోసుకొనివచ్చును" అని కీర్తన 126:5, 6 వాక్య భాగంలో వ్రాయబడి ఉంది. ఇశ్రాయేలు నుండి వేరైపోయిన వారిని తిరిగి తన యొద్దకు దేవుడు చేరుస్తాడన్న నమ్మకంతో కీర్తనకారుడు ఈ మాట వ్రాశాడు. కానీ, ఈ రోజున ఇది వాక్యమును విత్తువారిని గురించి కూడా మాట్లాడుతుంది. ఆత్మల కోసం పనిచేసే నమ్మకమైనవారు, బాధ్యత నెరిగిన తలిదండ్రులు, బైబిలు క్లాసు బోధకులు, సంఘ నాయకులు, సేవచేసే వారందరూ నా మనసులో మెదిలారు. వారు తాము చేరాలనుకున్నవారి విషయంలో తమ కన్నీరునే నీరుగా పోసి ఆ మొక్కను ఎదిగిస్తున్నారు. ఈ పనిలో మీరు నిమగ్నమైయుంటే, దేవుడు చివరిలో మీకు ఆనందాన్ని ఇస్తాడని గుర్తు పెట్టుకోండి (1 కొరింథీయులకు 3:6). "మీరు సంతోష గానము చేస్తూ పనలు మోసుకువస్తారు." ఆనందగానము మీరు చేస్తారు. మీ కష్టార్జితము మీకు కనబడుతుంది.

*ఆత్మీయ దుఃఖితునికి ఈ లోకంలో బలం, ఆదరణగా మరియు ఓదార్పు దేవుని సంరక్షణ, కాపుదలనుండి వస్తుంది.*[17] "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నదని ఎరుగుదుము" అని పౌలు వ్రాస్తున్నాడు (రోమీయులకు 8:28). "నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను" అని ఆయనయే చెప్పెను గదా? అని హెబ్రీయులకు 13:5లో చూస్తాము. "ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను" (మత్తయి 28:20) అని ప్రభువు అన్నారు.

(2) *రాబోయే జీవితములో ఆదరణ.*[18] ఓదార్పు వాగ్దాన నెరవేర్పు సంపూర్ణముగా రాబోయే జీవితములో నెరవేరుతుందని మరోసారి స్పష్టం చేస్తున్నాను. "సాయంకాలమున ఏడ్పు వచ్చి రాత్రియుండినను ఉదయమున సంతోషము కలుగును" (కీర్తన 30:5) అని దావీదు ఎప్పుడో వ్రాశాడు. నా దగ్గరున్న KJVలో "సంతోషం" అన్న పదమునకు; "*హెబ్రీ గానము*" అని ఇవ్వబడింది. దుఃఖము ఎల్లప్పుడు మన దగ్గర ఉండదు. రాత్రి ఉంటుంది. వెళ్ళిపోతుంది. ఉదయమున సంతోషగానము ఉంటుంది. ఇక ఉంటుంది, ఈ జీవితములో, దుఃఖము తరువాత ఆనందం, తరువాత దుఃఖం, తరువాత సంతోషం తరువాత దుఃఖం ఉంటాయి. కేవలం పరలోకంలోనే సంతోషం శాశ్వతంగా మన హృదయాల్లో ఉంటుంది.

లూకా 16లో మనకు ధనవంతుడు, బీద లాజరు కథ కనబడుతుంది. ఈ లోకంలో

లాజరుకు కొద్ది ఆదరణ లభించింది (20, 21, 25 వచనాలు); కానీ అతడు చనిపోయి, అబ్రాహాము రొమ్మున ఉండుటకు దేవదూతలచేత కొనిపోబడినప్పుడు (22 వచనం). అబ్రహాము అతని గురించి, "వాడు *ఇక్కడ* నెమ్మది పొందుచున్నాడు" (25 వచనం; నొక్కి చెప్పింది నాది) అని చెప్తున్నాడు. పరలోకంలో దేవుడు "వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను, ఏడ్పైనను. వేదనైనను ఇక ఉండదు" (ప్రకటన 21:4).

## ముగింపు

"దుఃఖపడువారు ధన్యులు, వారు ఓదార్చబడుదురు." ఈ ధన్యతలో చెప్పబడిన దుఃఖం మొదటిగా 3వ వచనంలో చెప్పబడిన ఆత్మ విషయమైన దీనత్వము గురించినది. రెండవదిగా, పాపము, మానవులపై దాని ప్రభావం గురించినది. ఆత్మ విషయమైన దుఃఖముద్వారా మనమీలోకములో కొంత ఓదార్పునొందుతాము. కానీ ప్రత్యేకించి రాబోయే కాలములో వాగ్దానం చేయబడిన ఆదరణ మనకుంటుంది.

పాపము, దాని ప్రభావం గురించి ప్రభువు తీవ్రంగా స్పందిస్తారు. అయితే నీవు, నేను ఈ రోజున దాని విషయంలో అలాగే స్పందించగలుగుతున్నామా? "వారు సిగ్గులేనివారైయుండి నానా విధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మును తాము కాముకత్వమునకు అప్పగించుకొనిరి" ఎఫెసీయులకు 4:19 అని అన్యజనుల గురించి వ్రాయబడింది. "వారు లోబడనొల్లనివారైయుండి తమను తాము కామాతురతకు అప్పగించుకున్నారు" అని KJVలో ఇయ్యబడింది. ఎంత విచారకరం! మీ ఆత్మీయ అవసరతలకు లోబడనొల్లని వాడుగాయుండుటకు మీరు కఠినులైయుండకుడని మిమ్మును వేడుకొనుచున్నాను. దేవుడు మీ సంరక్షణను కోరుతున్నాడు. మరిమీరు? మీ ఆత్మీయ అవసరతల నిమిత్తం దుఃఖిస్తున్నట్టయితే నేడే ప్రభువు నొద్దకు రండి.

---

సూచనలు

[1]Ella Wheeler Wilcox, "Solitude," in *The Home Book of Verse*, 7th ed. (New York: Henry Holt and Co., 1945), 2929. [2]దుఃఖపడువారు అని గ్రీకులో ఉంది. [3]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 418. [4]James M. Tolle, *The Beatitudes* (Fullerton, Calif.: Tolle Publications, 1966), 28. [5]Geoffrey W. Bromiley, *Thelogical Dictionary of the New Testament,* ed. Gerhard Kittel and Gerhard Friedrich; trans. Geoffrey W. Bromiley, abr. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 825. [6]John Risse, "The Mourners," Sermon on the Mount series, sermon preached at Southern Hills church of Christ, Abilene, Texas, 1990, cassette. [7]దేవుడు ఓదార్పుని దుఃఖిత జాబితా గురించి రచయితలు వెవ్వేరుగా వ్రాస్తుంటారు. తమ దుఃఖమును ప్రదర్శనగా చేసే నిరాశావాదులను గురించి ఇందులో పేర్కొంటారు (బైబిలు కాలంలో బట్టలను చింపుటకు చింపుకుని బూడిదను నెత్తిన పోసుకునేవారు). అలాగే నరకంలోని దుఃఖితులను (మత్తయి 13:42) కూడా వారు పేర్కొంటారు. [8]పాత యెరూషలేము నగరంలోని పశ్చిమ గోడ ఆలయమునకు దక్షిణ పశ్చిమ దిక్కున ఆనుకొని నిర్మించబడింది. క్రీ.శ. 70లో ఆలయం కూల్చివేయబడినప్పుడు ఇది మాత్రం నిర్మూలించబడలేదు. ఇది ఆలయం యొక్క అతి పరిశుద్ధ స్థలమునకు దగ్గరగా పశ్చిమం వైపున ఉన్నది కాబట్టి యూదా మతములో ఇది పవిత్ర ప్రదేశంగా పేరు పొందింది. ఆలయ నిర్మూలనను బట్టి అలాగే ఇశ్రాయేలు పునః మహిమను సంతరించుకొనుటను బట్టి అనేకమంది ఇక్కడ ప్రార్థనలు చేస్తుంటారు. ("The Western Wall" [http://mosaic.lk.net/g-

wall.html; Internet; accessed 24 April 2008].) [9]"Jerusalem" (http://www.lifeintheholyland.com/wailing_wall_1800s.htm; Internet; accessed 24 April 2008). [10]ఆలయమునకు ముందు ఉండే బెంచి ఇది. ఇక్కడ మత శాఖలవారు కూడుకుంటారు. పాపులు ఇక్కడకు వచ్చి ఏడ్చి దేవుడు తమ్మును క్షమించాలని ప్రార్థన చేస్తుంటారు. ఈ ఏడు పెద్దగా, రోదనగా ఉంటుంది. ఎక్కువసేపు జరుగుతుంది.

[11]Hugo McCord, *Happiness Guaranteed* (Murfreesboro, Tenn.: Dehoff Publications, 1956), 20. [12]Joe Schubert, "Happy Mourners," *Resources* 2 (1981): 8. [13]Tolle, 30. [14]ఇందుకు ఉదాహరణగా, "విలాప ప్రవక్తగా" పిలువబడే యిర్మీయాను చెప్పవచ్చు. తన దేశపు పాపమును గురించి అతడు విలపించాడు (యిర్మీయా 9:1, 18; 13:17; 14:17ను చూడు). ఇశ్రాయేలు పాపములను బట్టి యెరూషలేము నిర్మూలము చేయబడింది. కాబట్టి అతడు తన దుఃఖమును విలాప వాక్యముల గ్రంథములో లిఖించాడు. [15]దేవుడు తన పిల్లలను ఓదార్చుతున్నాడన్న విషయమును 2 రాజులు 20:5, 6ను చదవండి. [16]ఇది వినగానే పాత సినిమాయైన కవాడీస్ (*Quo Vadis*) నామదిలో మెదిలింది. ఇందులో పీటర్ ఉత్సినోస్ నీరోగా నటించాడు. నీరో తన స్నేహితుడను రహస్యముగా చంపించి, అతడి మరణమునుబట్టి అతడు దుఃఖాక్రాంతుడయ్యాడనిపించేలా నటించడం. ఈ సన్నివేశంలో నీరో ఒక సీసును తీసుకుని తన చెక్కిళ్ళు పెట్టుకుని బలవంతంగా కన్నీళ్ళు బుడ్డిలో ఉంచుటకు కన్నీళ్ళను తెప్పించుకోడానికి ప్రయత్నిస్తాడు. (*Quo Vadis,* prod. Sam Zimbalist, dir, Mervyn LeRoy and Anthony Mann, Metro-Goldwyn-Mayer [MGM], 1951.) [17]తన ప్రజల పట్ల దేవుని కాపుదలను గురించి మీరు ఇంకను వివరించవచ్చు. [18]దీనిని ఇంకా విశదంగా వివరించవచ్చు.